క్లుప్తంగా

దరఖాస్తు చేసుకోవాలి

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని ఐటీఐ, వాజేడు ఐటీఐ కళాశాలలో ఖాళీగా ఉన్న వివిధ ట్రేడ్‌ల సీట్ల భర్తీ కోసం అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఐటీఐ ప్రిన్సిపాల్ జగన్ మోహన్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 25 నుంచి 28 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ట్రేడ్‌లు ఎలక్ట్రీషియన్, డ్రాఫ్ట్‌మెన్‌సివిల్, డీజిల్ మెకానిక్, వెల్డర్, పిట్టర్‌లకు దరఖాస్తు చేసుకోవాలని పూర్తి సమాచారం కోసం 94904 56335 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

సన్మానం



ఏటూరునాగారం: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో గతంలో అనేక సంవత్సరాలు తెలుగు టీచర్‌గా పనిచేసిన విశ్రాంత ఉపాధ్యాయురాలు వరలక్ష్మిని సోమవారం ప్రస్తుతం పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు సన్మానం చేశారు. వరలక్ష్మి ఇటీవల విద్యార్థులకు క్రీడా సామగ్రిని సొంత ఖర్చులతో అందజేశారు. అలాగే సాయిబాబా ఆలయంలో పలు వస్తువులు విరాళంగా అందజేసినందుకు ఆ కమిటీవారు, పూర్వవిద్యార్థులు కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ సాంబశివరావు, రాజన్న, మల్లయ్య, సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ ప్రభాకర్, పూర్వ విద్యార్థులు చుంచునాగరాజు, నూతి రమేష్, తిరుపతి పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన



గోవిందరావుపేట: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పిల్లలకి హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో వైజీఆర్ కేర్ సంస్థ లింక్ వర్కర్ టీ కిషన్, ములుగు ఏరియా ఆస్పత్రి ఐసీటీసీ కౌన్సిలర్ కుమార్‌సింగ్ సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హెచ్ఐవీ అంటూ వ్యాధి కాదని అంటించుకునే వ్యాధి అన్నారు. హెచ్ఐవీ వ్యాధిగ్రస్తులపై వివక్షత చూపకూడదన్నారు.

రక్తదాన శిబిరం

ములుగు రూరల్: బీజేపీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి నగరపు రమేశ్ జన్మదినం సందర్భంగా సోమవారం యువసేన ఆధ్వర్యంలో ఏరియా ఆస్పత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ జగదీశ్ రక్తదానం శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో రక్తదానం చేసిన వారికి సర్టిఫికేట్లు అందజేశారు. అనంతరం ఆస్పత్రిలోని రోగులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ.. రక్తదానం ప్రాణదానంతో సమానమని అన్నారు. ప్రమాదాలకు గురైన వారికి రక్తం సకాలంలో అందినట్లయితే ప్రాణాలు కాపాడవచ్చని అన్నారు. యువసేన నాయకులు బానోత్ దేవ్‌సింగ్, కల్యాణ్‌నాయక్, సుధీర్ రాథోడ్, శ్రీతన్, వంశీ, గణపతి, ప్రభు, నిఖిల్, పూర్ణ, జస్వంత్, ఫన్నియాదవ్ పాల్గొన్నారు.

క్షుద్ర పూజల కలకలం



వెంకటాపురం(కె): మండల పరిధిలోని బెస్తగూడెం గ్రామ శివారుల్లో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్ర పూజలు చేశారు. సోమవారం గ్రామస్తులు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రం నుంచి మరికాల వెళ్లే రహదారిలో బెస్తగూగెం గ్రామంలోకి వెళ్లే క్రాస్ రోడ్డు వద్ద ఆదివారం రాత్రి క్షుద్ర పూజలు చేశారని తెలిపారు. దీంతో ఈ రహదారి వెంట వెళ్లేందుకు గ్రామస్తులు భయందోళనకు గురవున్నారు. గతంలో సైతం ఈ ప్రాంతంలోనే క్షుద్ర పూజలు చేశారని, ఇప్పుడు రెండవ సారి చేశారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

గుండెపోటుతో కూలీ మృతి



కన్నాయిగూడెం: మిర్చీ తోటకు మల్చింగ్ కవర్ వేయడానికి కూలి పనికి పోయి గుండెపోటుతో పాడియం జగదీశ్(40) మృతి చెందిన సంఘటన మండంలోని చింతగూడెంలోని గొత్తికోయగూడెంలో చోటు చేసుకుంది. బాధితుడి భార్య ఐతమ్మ తెలిపిన వివరాల ప్రకారం.. రోజు మాదిరిగా తన భర్త జగదీశ్ కూలి పనికి వెళ్లాడని ఎండకు గాబర అవుతుందని చెట్టుకింద కూర్చున్న క్రమంలో గుండె వద్ద తీవ్రమైన నొప్పి వచ్చి కుప్ప కూలి ప్రాణాలు వదిలినట్లు తోటి కూలీలు చెప్పారని తెలిపారు. మృతుడికి ఇడుమయ్య, హరీశ్, రాజు ముగ్గురు పిల్లలు ఉన్నారు.

ఆలయాలను రక్షించాలి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు బలరాం



గొల్లాల గుడి శిల్పాలను పరిశీలిస్తున్న నాయకులు

వెంకటాపురం(ఎం): రామప్ప ఉప ఆలయాల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం పేర్కొన్నారు. సోమవారం రామప్పలోని గొల్లాలగుడిని బీజేపీ నాయకులతో కలిసి ఆయన సందర్శించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. నిత్యపూజలు జరగాల్సిన ఆలయాల్లో గుప్త నిధుల కోసం తవ్వకాలు జరుగుతున్నాయని విమర్శించారు. భవిష్యత్ తరాలకు అందించాల్సిన శిల్పాకళాసంపదను కాపాడడంలో పురవాస్తుశాఖ అధికారులు విఫలమవుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర పురావస్తుశాఖ అధికారులు స్పందించి ఉప ఆలయాల్లోని శివలింగాలకు ప్రాణప్రతిష్ఠ చేసి నిత్య పూజలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు జినుకల కృష్ణాకర్‌రావు, దొంతిరెడ్డి రవిరెడ్డి, భూక్య జవహర్‌లాల్, రాయంచు నాగరాజు, ఆకిరెడ్డి రాంమోహన్‌రావు, నర్సింగారావు, వీరస్వామి, శ్రీనివాస్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతులు పారదర్శకంగా చేపట్టాలి



వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

ఏటూరునాగారం: ఐటీడీఏ పరిధిలోని ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు పారదర్శకంగా చేపట్టాలని, బదిలీలో జరిగిన అవకతవకలకు పాల్పడిన అధికారులపై చర్య తీసుకోవాలని ఉపాధ్యాయ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ (ట్రైబల్ వెల్ఫేర్) సభ్యులు మడే నాగేశ్వర్‌రావు, పొదెం కృష్ణప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో ఏపీఓ బీమ్‌రావుకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఉపాధ్యాయుల సమస్యలు, పదోన్నతులు, కౌన్సిలింగ్‌లో జరిగిన ఆటుపోటులను సరిచేయాలన్నారు. ఈనెల 28న ఐటీడీఏ ఎదుట మహా ధర్నా చేపడుతామని ధర్నా నోటీసును కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో గొప్ప సమ్మారావు, పొడెం సమ్మయ్య, అజ్మీర రాజు, మహిపతి సంతోష్, ఈసం రమేష్, సతీష్, రమేష్, జబ్బ రవి, బానోతు శ్రీనివాస్, సమ్మయ్య, కొండ రామయ్య, రాము పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



కారును తనిఖీ చేస్తున్న పోలీసులు

వెంకటాపురం(కె): మండల పరిధిలోని ఆలుబాక పంచాయతీ ముత్తారం క్రాస్ రోడ్డు వద్ద సోమవారం పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించారు. మావోయిస్టు వార్షోత్సవాల నేపథ్యంలో అప్రమత్తమైన పోలీసులు మండలంలో ఎస్సై రవి కుమార్ ఆధ్వర్యంలో సీఆర్పీఎఫ్ సిబ్బంది, సివిల్ పోలీసులు వాహన తనిఖీ చేపట్టారు. అనుమానిత వ్యక్తులు ఎవరైన తారసపడితే వారి వద్ద నుంచి పూర్తి స్థాయి సమాచారాన్ని సేకరించి పంపిస్తున్నారు. ఈ తనిఖీల్లో సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, సివిల్ పోలీసులు తదితరులు ఉన్నారు.

అనుమానితుల సమాచారం అందించాలి



మాట్లాడుతున్న డీఎస్పీ సంపత్‌రావు

భూపాలపల్లి అర్బన్: మావోయిస్టు వారోత్సవాల దృష్ట్యా అనుమానితులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు సూచించారు. మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో సోమవారం పట్టణంలోని బాంబులగడ్డలో సీఐ నరేష్‌కుమార్ ఆధ్వర్యంలో కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఎస్పీ హాజరై కాలనీవాసులను ఉద్దేశించి మాట్లాడారు. కాలనీల్లో అనుమానిత వ్యక్తులు ఎవరైనా సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదన్నారు. ఈ కార్డన్‌సెర్చ్‌లో ఇంటింట తనిఖీలు నిర్వహించి కుటుంబ సభ్యుల వివరాలు తెలుసుకొని అధార్‌కార్డులను పరిశీలించారు. నంబర్ ప్లేట్లు, డాక్యుమెంట్లు లేని 25 వాహనాలను సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు సుధాకర్, రమేష్, సంధ్యారాణి, స్వప్నకుమారి, అశోక్, శ్రీనివాస్, సిబ్బందితో పాటు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు సేవలపై అవగాహన

మల్హర్: మండలంలోని తాడిచర్ల తెలంగాణ గ్రామీణ బ్యాంకు బ్రాంచ్ ఆధ్వర్యంలో తాడిచర్ల జిల్లా పరిషత్ పాఠశాలలో ఎంపీ రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ కళాజాత వారి ఆధ్వర్యంలో బ్యాంకు అందిస్తున్న పథకాలపై సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బ్యాంకు స్కీమ్స్‌పై మ్యాజిక్ షో ద్వారా తెలిపారు. సురక్ష బీమా యోజన, జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, తదితర పథకాల గురించి విద్యార్థులకు వివరించారు. స్కూల్ హెచ్ఎం భాస్కర్ రావు, బ్యాంక్ మేనేజర్ సాయి, బ్యాంక్ అటెండర్ అమీర్, కళాజాత బృందం సభ్యులు విజయ్ విజేషన్ రియాజ్, విద్యార్థులు పాల్గొన్నారు.

పరామర్శ

రేగొండ: మండలంలోని పోచంపల్లి గ్రామానికి చెందిన పాడి మల్లారెడ్డి, దమ్మన్నపేట గ్రామానికి చెందిన గంజి సారయ్య ఇటీవల మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను సోమవారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అంకం రాజేందర్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి, మాజీ సర్పంచ్ నల్ల భాస్కర్‌రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు మహేందర్, భద్రయ్య, యూత్ అధ్యక్షుడు రాజేందర్ ఉన్నారు.

మహిళకు అండగా 'సఖి'



మాట్లాడుతున్న మాధవి

భూపాలపల్లి రూరల్: మహిళలకు అండగా సఖి కేంద్రం ఉంటుందని సఖి సెంటర్ సోషల్ కౌన్సిలర్ మాధవి తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని రూరల్ మహిళ సమాఖ్య భవన్‌లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో సఖి సెంటర్ సోషల్ కౌన్సిలర్ మాధవి పాల్గొని సమాజంలో మహిళలు, బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలు, వారిపై జరిగే వేధింపులపై మాట్లాడారు. బాధిత మహిళలకు సఖి కేంద్రం ద్వారా కౌన్సిలింగ్, న్యాయ, వైద్యం, పోలీస్ సాయం, తాత్కాలిక వసతి కల్పిస్తామన్నారు. ఆపదలో ఉన్న మహిళలు వెంటనే 181లేదా100 ఫోన్ చేయాలని విద్యార్థినులైతే 1098కి కాల్ చేయాలన్నారు. అలాగే సఖి టోల్ ఫ్రీ నంబర్ 8500 009433కి కాల్ చేస్తే సిబ్బంది వెంటనే స్పందించి మహిళని రక్షించి సఖి సెంటర్ కు తీసుకువచ్చి సమస్య పరిష్కారిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఆర్‌డీఓ గోవింద్, డీపీఎం సోమయ్య, ఏపీఎం శ్రీనివాస్ మండల సమైఖ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణాలను అడ్డుకున్న అధికారులు



నిర్మాణాలను అడ్డుకుంటున్న అధికారులు

భూపాలపల్లి అర్బన్: జిల్లా కేంద్రంలో అనుమతి లేకుండా చేపడుతున్న ఇళ్ల నిర్మాణాలను సోమవారం మున్సిపల్, రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. పట్టణ సమీపంలో కేటీకే 5వ గని మూల మాలుపు వద్ద సర్వే నంబర్ 170లోని అసైన్డ్ భూములో కొంపల్లి గ్రామానికి చెందిన వ్యక్తులు ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్న విషయాన్ని తెలుసుకున్న రెవెన్యూ అధికారులు మున్సిపల్ అధికారులతో కలిసి విచారణ చేపట్టి అడ్డుకున్నారు. ప్రభుత్వ అసైన్డ్ భూముల్లో నిర్మాణాలు చేపట్టవద్దని తెలి పారు. ఈ స్థలంలో ఇప్పటికే అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడు షెడ్ నిర్మించగా.. మరో ముగ్గురు ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు ప్రయత్నిస్తున్నారు.

వ్యాధులపై అప్రమత్తత అవసరం



టేకుమట్ల: పరీక్షలు చేస్తున్న డాక్టర్ ప్రియాంక

టేకుమట్ల: సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఆశాజ్యోతి అన్నారు. సోమవారం మండలంలోని ఆశిరెడ్డిపల్లిలో ఉచిత వైద్య శిబిరాన్ని డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జ్వర పీడితులకు పరీక్షలు చేసి మందులు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులు ప్రభలుతున్న క్రమంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. దోమల వల్ల టైఫాయిడ్, చికన్‌గూన్య, డెంగీ వంటి వ్యాధులు వస్తున్నాయని, కావున దోమల నుంచి రక్షణ పొందేందుకు దోమతెరలను వినియోగించాలన్నారు. అంతేకాకుండా ప్రతీ ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌వీ విజయ, పంచాయతీ కార్యదర్శి జీడి ప్రవీన్‌కుమార్, ఏఎన్ఎం భాగ్య, సునీత, ఆశ కార్యకర్త కవిత, తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: మండలంలోని పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, పలు గ్రామాల్లో డాక్టర్ నాగరాణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగరాణి మాట్లాడుతూ.. పిల్లలు పరిశుభ్రంగా ఉండాలని, జంక్ ఫుడ్స్ తినొద్దని, వేడి వేడి ఆహా పదార్థాలు తినాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు విజయపాల్‌రెడ్డి, సూపర్‌వైజర్ సునీత, జమున, హెల్త్ అసిస్టెంట్ భిక్షపతి, ఏఎన్ఎం శ్రీలత, స్వరూప, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

విద్యాప్రమాణాలు మెరుగుపడేలా చర్యలు



సభ్యత్వ నమోదులో పాల్గొన్న ఉపాధ్యాయులు

గోవిందరావుపేట: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలు మెరుగు పడేలా చర్యలు తీసుకోవాలని ఎస్‌టీయూ జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి శిరుపా సతీశ్ కుమార్, మధుసూదన్ అన్నారు. మండల పరిధిలోని పస్రా ప్రభుత్వ పాఠశాలలో సోమవారం గోవిందరావుపేట ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షుడు బానోత్ విజయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఎస్‌టీయూ జిల్లా అధ్యక్షుడు సతీష్ కుమార్, కార్యదర్శి మధుసూదన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదు చేయించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రామ్మూర్తి, తాడ్వాయి మండల అధ్యక్షుడు కందిక రాజు తదితరులు పాల్గొన్నారు.

పంటలకు మద్దతు ధర చెల్లించాలి



మాట్లాడుతున్న భూక్య జంపన్ననాయక్

ములుగు: రైతులు పండించిన పంటలకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర చెల్లించాలని పాటు పార్లమెంట్‌లో సమగ్రచట్టం తేవాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు భూక్య జంపన్ననాయక్ డిమాండ్ చేశారు. జిల్లాకేంద్రంలో మంగళవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడవసారి అధికారంలోకి వచ్చిన నరేంద్రమోదీ ప్రభుత్వం రైతులపై వివక్ష చూపుతుందని ఆరోపించారు. రెండు సంవత్సరాల నుంచి దేశం నడిబొడ్డున రైతులు ఉద్యమాలు చేస్తున్నా పట్టించుకోకుండా వారిపై అక్రమ కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో రైతాంగానికి నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటని అన్నారు. ఉపాధిహామీ పథకానికి గతంలో కంటే రూ.19 వేలకొట్లు తగ్గించడం బాధాకరం అని అన్నారు. సమావేశంలో భూక్య రాజేష్, రాజేందర్ ముదిరాజ్, రాజు గంగపుత్ర, శ్రీనురెడ్డి, అజ్మీర తులసి, కిషన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌ను పూర్తిగా నిర్మూలించాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ శ్రీనివాస్

పలిమెల: గ్రామాల్లో సంపూర్ణ ప్లాస్టిక్ నిషేధం పాటించాలని ఎంపీడీఓ, గ్రామ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ సూచించారు. సోమవారం మండలంలోని పంకెన గ్రామంలో ప్లాస్టిక్ నిర్మూలనపై గ్రామ మహిళా సంఘ సభ్యులు, ప్రజలతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్లాస్టిక్ వల్ల పర్యావరణ కలుషితంతో పాటు ఎన్నో అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం, పాఠశాల హెచ్ఎం, పంచాయతీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుకునే విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీడీఓ శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. సోమవారం మండలంలోని కేజీబీవీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం పిల్లలకు ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన సదస్సు నిర్వహించారు. స్వచ్ఛత హీ సేవ-2024 కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకం అందరి బాధ్యత



మొక్క నాటి నీరు పోస్తున్న జీఎం హబిబ్‌హుస్సేన్

భూపాలపల్లి అర్బన్: మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ హబిబ్‌హుస్సేన్ తెలిపారు. స్వచ్ఛ పక్వాడా 4.0 కార్యక్రమంలో భాగంగా సోమవారం ఏరియాలోని రామప్ప కాలనీలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మానవ మనుగడకు ప్రధాన కారణమైన వృక్ష జాతిని పెంపొందించుకోవలసిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. నాటిన మొక్కలను కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు కవీంద్ర, జోతి, డాక్టర్ పద్మజా, రవికుమార్, మారుతి, పోషమల్లు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



కాటారం: మాట్లాడుతున్న సీడీపీఓ రాధికరెడ్డి



భూపాలపల్లి రూరల్: ప్రతిజ్ఞ చేస్తున్న సిబ్బంది

కాటారం: పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సీడీపీఓ రాధికరెడ్డి అన్నారు. మండలంలోని రేగులగూడెం, దేవరాంపల్లి, ప్రతాపగిరి, కొత్తపల్లి, సుందరాజ్‌పేట అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమవారం పోషణ్ మాసం కార్యక్రమం నిర్వహించారు. పోషకాహారాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. పలు కేంద్రాల్లో చిన్నారుల బరువు ఎత్తులపై స్క్రీనింగ్ నిర్వహించారు. పోషకాహార లోపంతో పలువురు పిల్లల్లో ఎత్తుకు తగిన బరువు ఉండటం లేదని వైద్య సిబ్బంది గుర్తించి తీసుకోవాల్సిన పోషకాహారంపై సూచనలు, సలహాలు అందజేశారు. స్థానికంగా లభించే కూరగాయలు, ఆకుకూరలు, పప్పుదినుసుల్లో తింటే పోషక విలువలు ఎంతగానో ఉంటాయని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ రాధికతో పాటు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వీణ, అంగన్‌వాడీ టీచర్లు శ్రీలత, అన్నపూర్ణ, కమలాదేవి, రోజా పాల్గొన్నారు.

భూపాలపల్లి రూరల్: అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలను ఆరోగ్యవంతంగా తయారు చేయాలని ఐడీఎస్ సూపర్‌వైజర్ అరుణ అంగన్‌వాడీ టీచర్లకు సూచించారు. పోషణ మాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం పట్టణ పరిధిలోని లచ్చిరాంతండా అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్ గుగులోత్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో పోషణ మాస ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ అరుణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాల పిల్లల వరకు ప్రతీ నెల క్రమం తప్పకుండా పిల్లల బరువు, ఎత్తు కొతలు తీసుకొని రికార్డు చేయాలన్నారు. అనంతరం మహిళలతో పోషణ్ మాసంపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లులు, బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలలను రక్షించాలి

మొగుళ్లపల్లి: జీఓ నంబర్ 25ను రద్దు చేసి ప్రాథమిక పాఠశాలలను రక్షించాలని డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి అన్నారు. సోమవారం మండలంలో డీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీఓ నంబర్ 25 ప్రకారం ఉపాధ్యాయుల సర్దుబాటు చేస్తే ప్రతి పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడు మాత్రమే ఉంటాడని, అంతేకాకుండా 60 మంది పిల్లలు ఉన్న కూడా ఇద్దరూ ఉపాధ్యాయులే బోధన చేయాలంటే ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. ఈ విధానం పేద మధ్యతరగతి విద్యార్థులను పాఠశాలకు దూరం చేయడమే అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా భూపాలపల్లి లాంటి జిల్లాలో విద్యార్థులంతా పేద కుటుంబాల నుంచి వచ్చేవారని ఇలాంటి విద్యార్థులకు విద్యను దూరం చేయడం సరికాదని పేర్కొన్నారు. మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎండీ సిరాజుద్దీన్, కె సదానందం ఉన్నారు.